నాగార్జునసాగర్ డ్యాంకు ఆంధ్రా వైపు ఉన్న కుడికాల్వ

నవంబర్ 30, 2023న నాగార్జునసాగర్ డ్యాంపై నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులతో మోహరించిన సీఆర్‌పీఎఫ్ బలగాలు(ఫైల్)

కుడి కాల్వ నిర్వహణ, భద్రత మేమే చేపడుతాం!

- **తెలంగాణ ఎస్పీఎఫ్ డీజీకి ఏపీ జలవనరుల శాఖ లేఖ!**

నందికొండ, జూన్ 13 : నాగార్జునసాగర్ కుడి కాల్వ నిర్వహణ, భద్రత తామే చేపడుతామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జలవనరుల శాఖ తెలంగాణ రాష్ట్ర ఎస్పీఎఫ్ (ప్రత్యేక రక్షణ దళం) డీజీకి లేఖ ఇచ్చినట్టు సమాచారం. 2023 నవంబర్ 30న ఆంధ్రాపోలీస్ బలగాలు, అధికారులు నాగార్జునసాగర్ డ్యాంపైకి దౌర్జన్యంగా ప్రవేశించి, డ్యాం సీసీ కెమెరాలను ధ్వంసం చేసి డ్యాంను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. డ్యాం 13వ గేట్ నుంచి 26వ గేట్ వరకు తమ ఆధీనంలో ఉంటుందని, ఆంధ్రకు నీటిని విడుదల చేసే కుడికాల్వ నిర్వహణ కూడా తామే చూసుకుంటామని, అప్పటి నుంచి ఇప్పటి వరకు కుడి కాల్వకు నీటి విడుదలను ఆంధ్రా అధికారులు చేపడుతున్నారు. డ్యాంపై నెలకొన్న ఉద్రిక్త వాతావరణం తొలగించడానికి, డ్యాంపై భద్రత చేపడుతున్న తెలంగాణ ఎస్పీఎఫ్ బలగాలను తొలగించి సీఆర్‌పీఎఫ్ బలగాలను కేంద్రం ఏర్పాటు చేసింది. డ్యాం 13వ గేట్ వరకు తెలంగాణ వైపు ఒక బెటాలియన్, 13వ గేట్ నుంచి 26వ గేట్ అవతలి వరకు ఆంధ్ర వైపు మరొక బెటాలియన్‌ను నియమించింది. సీఆర్‌పీఎఫ్ బలగాలు డ్యాంపై విధులు నిర్వహిస్తూ వస్తుండగా, ఏప్రిల్ నెలలో తెలంగాణ వైపు ఉన్న సీఆర్‌పీఎఫ్ బలగాలు విధులను ఉపసంహరించుకొని వెళ్లిపోయారు. అప్పటి నుంచి ఆంధ్ర వైపు ఉన్న సీఆర్‌పీఎఫ్ బలగాలు పూర్తిస్థాయిలో డ్యాంపైన విధులు చేపడుతూ వస్తున్నారు. కేఆర్ ఎంబీ సమక్షంలో రెండు తెలుగు రాష్ట్రాలతో జరిగిన సమావేశంలో ఆంధ్ర వైపు ఉన్న సీఆర్‌పీఎఫ్ బలగాలు జూన్ నెలాఖరులోగా వెళ్లిపోతాయని ఏపీ ప్రభుత్వం తెలిపింది. వాస్తవానికి డ్యాంపై విధులు నిర్వహిస్తున్న సీఆర్‌పీఎఫ్ బలగాలు వెళ్లిపోగానే డ్యాం భద్రత, నిర్వహణను తెలంగాణ ఎస్పీఎఫ్ బలగాలు చేపట్టాల్సి ఉంటుంది.

ఇంధన శాఖకు నాలుగో కొత్తబాస్

ప్రిన్సిపల్ సెక్రటరీగా నవీన్ మిట్టల్ నియామకం

హైదరాబాద్, జూన్ 13 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో కీలకమైన ఇంధనశాఖ ముఖ్య అధికారులుగా వచ్చి వారెవరూ ఎక్కువకాలం ఉండటం లేదు. ఇలా వచ్చి అలా కుదురుకోగానే బదిలీ అవుతున్నారు. ఏడాదిన్నర కాలంలో ఈ శాఖకు నలుగురు ప్రిన్సిపల్ సెక్రటరీలు మారడం గమనార్హం. తాజాగా ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా సీనియర్ ఐఏఎస్ అధికారి నవీన్ మిట్టల్‌ను సర్కారు నియమించింది. కాంగ్రెస్ సర్కారు కొలువుదీరే వరకు ఈ శాఖకు తొలుత సునీల్‌శర్మ ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉండేవారు. ఆయన స్థానంలో ఐఏఎస్ అధికారి ఎస్ ఏఎం రిజ్వీని ప్రభుత్వం కొత్త ప్రిన్సిపల్ సెక్రటరీగా నియమించింది. కొంత కాలానికి ఆయనను బదిలీచేసి రోనాల్డ్ రోస్‌ను సర్కార్ నియమించింది. ఆయన ఏపీకి బదిలీ కావడంతో ఆయన స్థానంలో సందీప్‌కుమార్ సుల్తానియాకు బాధ్యతలను అప్పగించారు. తాజాగా ఐఏఎస్ బదిలీల్లో కీలకమైన ఈ ఇంధన శాఖ ముఖ్య అధికారిగా నవీన్‌మిట్టల్ నియమితులయ్యారు.

ట్రాన్స్‌కో, జెన్‌కోలోనూ ఇదేతంతు

విద్యుత్తు సంస్థలైన టీజీ ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీల విషయంలోను ఇదే తంతు జరుగుతున్నది. కాంగ్రెస్ సర్కారు కొలువుదీరిన తర్వాత ఐఏఎస్ అధికారి రిజ్వీయే రెండు శాఖలకు సీఎండీగా వ్యవహరించారు. ఆయన బదిలీ అయ్యాక మరో ఐఏఎస్ రోనాల్డ్ రోస్ రెండు సంస్థలకు సీఎండీగా పనిచేశారు. కొంతకాలానికి టీజీ ట్రాన్స్‌కోకు కృష్ణభాస్కర్ సీఎండీగా నియమితులయ్యారు. జెన్‌కో సీఎండీగా సందీప్ కుమార్ సుల్తానియా పనిచేశారు. కొంత కాలం క్రితం హరీశ్‌ను జెన్‌కో సీఎండీగా నియమించారు. ప్రస్తుతం కృష్ణభాస్కర్ ట్రాన్స్‌కో సీఎండీగా, హరీశ్ జెన్‌కో సీఎండీగా నియమితులయ్యారు.

అక్రమ టెలికం సెటప్‌పై దాడి

హైదరాబాద్, జూన్ 13 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ నగరంలో అక్రమంగా నిర్వహిస్తున్న టెలికాం సెటప్‌పై హైదరాబాద్ లోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికం యూనిట్ దాడి చేసింది. చట్టవిరుద్ధంగా నిర్వహిస్తున్న టెలికం సెంటర్‌పై సోదాలు చేసి సెషన్ ఇనిషియేషన్ ప్రొటోకాల్ (ఎస్ఐపీ) కనెక్షన్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇటువంటి అక్రమ కనెక్షన్లపై నిఘా పెట్టిన హైదాబాద్ డీవోటీ.. పోలీసుల సాయంతో ఈ రాకెట్‌ను ఛేదించింది. ఎస్ఐపీ సర్వర్, మూడు ల్యాప్‌టాప్‌లు, ఒక మానిటర్, సంబంధిత నెట్‌వర్క్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఎస్ఐపీ వ్యవస్థ ద్వారా విదేశాల నుంచి భారతీయ కస్టమర్లకు అంతర్జాతీయ కాల్స్‌ను అక్రమమార్గంలో మళ్లిస్తున్నట్టు టెలికాం అధికారులు గుర్తించారు. విదేశాల నుంచి వచ్చే సైబర్ కాల్స్‌ను ఇండియన్ నంబర్లుగా చూపించేందుకు ఈ సాంకేతికత ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. వీటిని ఉపయోగించుకొని కొన్ని అసాంఘిక శక్తులు చట్టవిరుద్ధమైన పనులకు ఈ సాంకేతికతను ఉపయోగిస్తాయని ఆందోళన వ్యక్తంచేశారు. ఈ దాడుల్లో ఒకరిని అరెస్టు చేసి, సంస్థపై రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్టు టెలికం అధికారులు తెలిపారు. ఈ కేసులో డేటా విశ్లేషణతోపాటు, మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు.

అసంఘటిత కార్మికులకు కేంద్రం అండ

కార్మికుల పిల్లలకు స్కాలర్‌షిప్‌ల పంపిణీ

హైదరాబాద్, జూన్ 13 (నమస్తే తెలంగాణ): అసంఘితరంగ కార్మికుల కుటుంబాలకు విద్య, వైద్య, సంక్షేమ పథకాలను ఉచితంగా అందిస్తున్నామని కేంద్రకార్మికశాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ వినయ్‌కుమార్ త్రివేదీ చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ బీడీ, సినీ, బోగ్గు గని కార్మికులకు పథకాలు వర్తింపచేస్తున్నామని చెప్పారు. తెలంగాణ, ఏపీలోని 4.5 లక్షల మంది బీడీ కార్మికులు, 16వేల మంది సినీ కార్మికులు, 26వేల మంది బొగ్గుగని కార్మికులకు సేవలు అందిస్తున్నామని చెప్పారు. రెండు రాష్ట్రాల్లో 2024-25 ఆర్థిక సంవత్సరంలో 4,500 మంది విద్యార్థులకు రూ.3.55 కోట్ల స్కాలర్‌షిప్‌లు మంజూరు చేశామని తెలిపారు. 26 డిస్పెన్సరీల ద్వారా 1.35లక్షల మందికి ఉచిత వైద్యం అందించినట్టు వివరించారు.

ఫారెస్ట్ పార్క్‌లో నేచర్ క్యాంప్

హైదరాబాద్, జూన్ 13 (నమస్తే తెలంగాణ): తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ-టీఎస్ఎఫ్‌డీసీ ఆధ్వర్యంలో కొండాపూర్ ఫారెస్ట్ ట్రెక్‌పార్క్‌లో శని, ఆదివారాలలో నేచర్ క్యాంప్ నిర్వహించేలా అధికారులు ప్రణాళికలు రచించారు. ఈ మేరకు ఏర్పాట్లు చేశామని శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ట్రెక్‌పార్క్‌లో శనివారం సాయంత్రం 4 నుంచి ఆదివారం ఉదయం 9.30 వరకు క్యాంప్ నిర్వహించనున్నట్టు తెలిపారు. టీం బిల్డింగ్, టెంట్ పిచింగ్, రాత్రి అడవిలో నడక, నైట్ క్యాంపింగ్, క్యాంప్‌ఫైర్, ఉదయం బర్డ్ వాచింగ్, ట్రెక్కింగ్, నేచర్ ట్రయల్ ఉంటాయని తెలిపారు. క్యాంప్‌లో పాల్గొనే వారికి శని వారం సాయంత్రం స్నాక్స్, రాత్రి భోజనం, ఆదివారం ఉదయం బ్రేక్‌ఫాస్ట్ అందిస్తామని చెప్పారు. 'బోటానికల్ గార్డెన్‌లో బర్డ్‌వాక్' నిర్వహిస్తామని ఎకోటూరిజం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రంజిత్‌నాయక్ వెల్లడించారు.

ఎన్ఆర్ఐని ముంచిన మాజీ ఐఏఎస్

- **పెట్టుబడుల పేరుతో 23 కోట్ల మోసం**
- **కేసు దర్యాప్తు చేస్తున్న సీసీఎస్**

హైదరాబాద్ సిటీబ్యూరో, జూన్ 13 (నమస్తే తెలంగాణ): దవాఖాన నిర్మాణంతో పాటు పలు వ్యాపార సంస్థల్లో భాగస్వామ్యం కల్పిస్తానంటూ మాజీ ఐఏఎస్ అధికారి పొన్నె కంటి దయాచారి తనను ఏకంగా రూ.23 కోట్లకు మోసగించినట్టు న్యూజెర్సీ (అమెరికా)లో ఉంటున్న ప్రవాస భారతీయుడు కొమ్మినేని కల్యాణ్ హైదరాబాద్ సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. 2015లో దయాచారి గుంటూరులోని పొగాకు బోర్డులో పనిచేస్తున్నప్పుడు స్నేహితుల ద్వారా తనకు పరిచయమయ్యాడని, ఆయన మాటలను నమ్మి పలు వ్యాపారాల్లో వేల డాలర్లు పెట్టుబడులు పెట్టానని కల్యాణ్ తెలిపారు. ఆ తర్వాత దయాచారి స్పందించడం మానేశాడని, తనతో పెట్టుబడులు పెట్టించిన వ్యాపారాలపై ఆరా తీయడంతో వాటిలో ఏదీ నిజం కాదని తేలిందని వివరించారు. అనంతరం భారత్‌కు వచ్చి దయాచారిని సంప్రదించేందుకు ప్రయత్నిస్తే ఆయన అందుబాటులోకి రాలేదని వాపోయారు. ప్రస్తుత మారక విలువ ప్రకారం తన పెట్టుబడులకు వడ్డీ కలిపితే రూ.23 కోట్లు అవుతుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. కాగా, ఇదే తరహాలో దయాచారి అనేక మంది నుంచి భారీగా డబ్బు సేకరించి, గుంటూరు తదితర ప్రాంతాల్లో స్థిరాస్తులు కొనుగోలు చేసినట్టు తెలుస్తున్నది.

16న అగ్రివర్సిటీలో 'రైతునేస్తం'

- **అధికారులకు సీఎస్ రామకృష్ణారావు ఆదేశం**
- **గద్దర్ ఫిల్మ్ అవార్డుల కార్యక్రమంపై సమీక్ష**

హైదరాబాద్, జూన్ 13 (నమస్తే తెలంగాణ): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఈనెల 16న 'రైతునేస్తం' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్‌లతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి మాట్లాడతారని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని రైతునేస్తం కేంద్రాల్లో ప్రత్యక్ష ప్రసారం చేస్తారని తెలిపారు. నిపుణులతో మాట్లాడి రైతులు తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని సూచించారు. హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో నేడు(శనివారం) జరగనున్న తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ కార్యక్రమ ఏర్పాట్లపైనా డీజీపీ జితేందర్, ఉన్నతాధికారులతో సీఎస్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.

బార్ల డ్రా ప్రక్రియ పూర్తి

హైదరాబాద్, జూన్ 13 (నమస్తే తెలంగాణ): తెలంగాణలో 28 బార్లకు శుక్రవారం డ్రా పద్ధతిలో కొత్త యజమానులకు ఎంపిక చేశారు. హైదరాబాద్‌లోని గోల్కొండ నార్సింగ్ ప్రాంతంలోని 'ది అడ్రస్ కన్వెన్షన్స్ అండ్ ఎగ్జిబిషన్ హాల్'లో నిర్వహించిన డ్రా కార్యక్రమంలో ఎక్సైజ్ కమిషనర్ హరికిరణ్ డ్రా తీసి, లబ్ధిదారులను ఎంపిక చేశారు. దరఖాస్తుదారుల సమక్షంలో కమిషనర్ డ్రా తీయగా.. హెడ్ క్వార్టర్స్ జాయింట్ కమిషనర్ కేపీబీ శాస్త్రి ఆ నంబర్‌ను వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముందు అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మృతిచెందిన వారి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు. బార్లు గెలుపొందిన లబ్ధిదారులు అలాట్మెంట్ లెటర్ తీసుకొని, 90 రోజుల్లోగా బార్ల ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కమిషనర్ కోరారు. జీహెచ్ఎంసీతో పాటు నిజామాబాద్, బోధన్, మహబూబ్‌నగర్, జల్‌పల్లిలో కూడా ప్రశాంతంగా డ్రా ప్రక్రియ ముగిసిందని ఎక్సైజ్ కమిషనర్ వెల్లడించారు. డిప్యూటీ కమిషనర్లు పీ దశరథ్, అసిస్టెంట్ కమిషనర్ ఆర్ కిషన్, అనిల్ కుమార్‌రెడ్డి, జీవన్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు. కాగా, 28 బార్లకు నోటిఫికేషన్ ఇవ్వడం ద్వారా ఎక్సైజ్‌శాఖ అదనంగా రూ.36.68 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది.

యువ వైద్యుల మృతికి జూడాల సంతాపం

యువ వైద్యులకు జూడాల సంతాపం

హైదరాబాద్, జూన్ 13 (నమస్తే తెలంగాణ): అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనలో మృతి చెందిన బీజే మెడికల్ కళాశాలలో విద్యార్థుల మృతి పట్ల తెలంగాణ రాష్ట్ర జూనియర్ డాక్టర్ల అసోసియేషన్(టీ-జూడా) సంతాపం తెలిపింది. ఈ మేరకు శుక్రవారం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఇసాక్ న్యూటన్ ఓ ప్రకటన విడుదల చేశారు. విమాన ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. విద్యార్థుల మృతికి సంతాపంగా రాష్ట్ర వ్యాప్తంగా క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు.

జూలై 25 నుంచి సివిల్స్ లాంగ్‌టర్మ్ కోచింగ్

జీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్, జూన్ 13 (నమస్తే తెలంగాణ): సివిల్ సర్వీస్‌స్ లాంగ్‌టర్మ్ (ప్రిలిమ్స్ కమ్ మెయిన్స్) కోచింగ్-2026 తరగతులను జూలై 27 నుంచి ప్రారంభించనున్నట్టు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 30 వరకు క్లాసులు కొనసాగుతాయని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని సైదాబాద్ లక్ష్మీనగర్‌కాలనీలోని బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో తరగతులు నిర్వహిస్తామని వెల్లడించారు. 150 మందికి కోచింగ్ ఇస్తామని.. 100 మంది ప్రతిభావంతులైన విద్యార్థులను జూలై 12న నిర్వహించే ఆన్‌లైన్ స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా ఎంపికచేస్తామని వివరించారు. మరో 50 మంది అభ్యర్థులను గతంలో సివిల్ సర్వీసెస్(ప్రిలిమ్స్) పరీక్షలో ఉత్తీర్ణులైన వారి నుంచి ఎంపికచేస్తామని స్పష్టంచేశారు. ప్రవేశం పొందిన అభ్యర్థులకు వసతి, రవాణా కోసం నెలకు రూ.5 వేల చొప్పున స్టైఫండ్, రూ.5 వేలు బుక్‌ఫండ్ ఒక్కసారి అందజేస్తామని వెల్లడించారు. గ్రంథాలయ సదుపాయం కల్పిస్తామని పేర్కొన్నారు. 100 మంది ప్రతిభావంతులైన విద్యార్థుల ఎంపిక కోసం దరఖాస్తులను జూన్ 16 నుంచి జూలై 7 వరకు ఆన్‌లైన్‌లో www.tgbcstudycircle.cgg.gov.in ద్వారా అప్‌లోడ్ చేయాలని కోరారు. వివరాలకు 040-24071178 నంబరును సంప్రదించాలని సూచించారు.

విజయ డెయిరీలో భారీ పేలుడు

ఐదుగురికి గాయాలు.. ఒకరి పరిస్థితి విషమం

హైదరాబాద్, జూన్ 13(నమస్తేతెలంగాణ): హైదరాబాద్ లాలాగూడలోని ప్రభుత్వరంగ సంస్థ అయిన విజయ డెయిరీలో శుక్రవారం భారీ పేలుడు సంభవించింది. డెయిరీలో బాదంపాలు తయారుచేసే స్టెయిలైజర్ యంత్రం ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలిపోయింది. దీంతో అక్కడే పనిచేస్తున్న ఐదుగురు కార్మికులకు గాయాలయ్యాయి. వారిలో నలుగురిని గాంధీ దవాఖానకు తరలించి చికిత్స అందించారు. మరో కార్మికుడు రవికి తీవ్రగాయాలు కావడంతో డీఆర్‌డీఏ దవాఖానకు తరలించి చికిత్స అందిస్తున్నట్టు విజయడెయిరీ జనరల్ మేనేజర్ మల్లికార్జున్ తెలిపారు. స్టెయిలైజర్ యంత్రంలో 120 డిగ్రీల ఉష్ణోగ్రత వద్ద బాదంపాలు వేడిచేయగా ఒక్కసారిగా పేలుడు సంభవించి, అక్కడే ఉన్న కార్మికుడు రవిపై పడటంతో తీవ్ర గాయాలయ్యాయని, సమీపంలో ఉన్న మరో నలుగురికి ఆవిరి వ్యాప్తించి స్వల్ప గాయాలయ్యాయని తెలిపారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేశారు. ప్రమాదం జరిగిన సమయంలో ఇతర కార్మికులందరూ భోజనానికి వెళ్లడంతో పెద్ద ప్రమాదం తప్పిందని కార్మికులు తెలిపారు.

సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేనికి బెయిల్

శ్రీనివాసరావు

హైదరాబాద్, జూన్ 13 (నమస్తే తెలంగాణ): అమరావతిపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న అభియోగాల కేసులో సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావుకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. శుక్రవారం కొమ్మినేని బెయిల్ పిటిషన్‌ను విచారించిన జస్టిస్ పీకే మిశ్రా ధర్మాసనం ఆయనను వెంటనే విడుదల చేయాలని ఆదేశించింది. కొమ్మినేని యాంకర్‌గా వ్యవహరించిన సాక్షి టీవీ చర్చలో పాల్గొన్న విశ్లేషకుడి వ్యాఖ్యలతో కొమ్మినేనికి సంబంధంలేదని, వేరొకరి వ్యాఖ్యలకు పిటిషనర్‌ను ఎలా అరెస్ట్ చేస్తారని ధర్మాసనం ప్రశ్నించింది. కిందికోర్టు విధించిన షరతులకు లోబడే బెయిల్ మంజూరు చేస్తున్నట్టు పేర్కొన్నది. కొమ్మినేని బెయిల్‌పై 'ఎక్స్' వేదికగా ఏపీ మాజీ సీఎం జగన్ హర్షం వ్యక్తంచేశారు. సుప్రీంకోర్టు ఆదేశాలు చంద్రబాబుకు చెంపపెట్టు అని అన్నారు. నిరంకుశంగా, అప్రజాస్వామికంగా, అరాచకంగా వ్యవహరిస్తున్న చంద్రబాబుకు న్యాయస్థానం గట్టి బుద్ధిచెప్పిందని పేర్కొన్నారు. ప్రాథమిక హక్కులకు, స్వేచ్ఛకు అరెస్ట్ తీవ్ర భంగకరమని సుప్రీంకోర్టు చెప్పడాన్ని స్వాగతిస్తున్నట్టు జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు.

నేడే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.00, 2.00, 6.00, 9.00 PM
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

భ్రమరాంబ - కూకట్‌పల్లి 7.45,11.30,2.45, 6.30,9.45PM
బిఆర్ హైటెక్-మాదాపూర్ 11.00,2.15,6.00,9.15
సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి ఆర్‌టిసి క్రాస్‌రోడ్స్ 8.00AM
అర్జున్ 70 - కూకట్‌పల్లి 8.00,11.30,2.30,6.30, 9,30
రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00PM
తాట్కాల్ కాంప్లెక్స్ - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ-మియాపూర్ 11.00,2.00,6.00, 9,00
సుష్మ 70-వనస్థలిపురం 11.00,2.15,6.00,9.15
స్పష్ట 70ఎంఎం- కాటేడాన్ 11.00,2.00,6.00,9.00
కోణార్క్ 70- దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.30, 6.00,9.15PM
విజేత 70-బోరబండ 11.00,2.00,6.00,9.00
ముకుంద 70ఎంఎం- మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
ఏషియన్ సూపర్ - బాలాపూర్ 11.00,2.15,6.00,9.15PM
శ్రీలక్ష్మీ/ఇంద్రనాగేంద్ర - కర్నన్‌ఘట్ 11.00,2.15,6.30,9.30
గణేష్ 70ఎంఎం- శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
ఎఎంబి - గచ్చిబౌలి 10.30, 1.35, 4.35, 7,35, 10.35
మూవీటైమ్ ప్లైమూల్ - సనత్‌నగర్ 12.30 PM
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.30,6.15,9.30
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 10.40,1.30, 4.20,7.10,10.00
ఏషియన్‌రాధిక - కాప్రా 10.30,1.35,4.40,7.40,10.35
షా కాంప్లెక్స్ - చింతల్ 11.00,2.00,6.00,9.00
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.15 AM
జిపిఆర్-కూకట్‌పల్లి 10.00 AM, 4.30PM
జెపి ఎ/సి - చందానగర్ 10.25,1.20,4.15,7.20,10.20
పీవీఆర్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.30,1.35,4.30,7.40,10.35
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.20,1.15,4.15,7.25,10.25
సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.35,4.35,7.30,10.35
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.45, 1.50, 4.20 PM
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్ 11.30,2.40,6.30,9.40
ఎంక్యూబ్-అత్తాపూర్ 10.45,1.40,4.35,7.30,10.35
మూవీటైమ్ ప్లాటినమ్-గచ్చిబౌలి-11.00AM
పెన్నేషన్ కాంప్లెక్స్ - ఖైరతాబాద్ 11.30 AM, 2.30 PM
ఏషియన్ జ్యోతి -ఆర్.సి.పురం 11.00,2.00,6.00, 9.00
శ్రీరమణ 70-అంబర్‌పేట్ 11.00,2.00,6.00, 9.00
శ్రీసాయిరాం-మల్కాజ్‌గిరి 8.00 AM
ఏషియన్ స్పష్ట -కాటేడాన్ 11.15,2.15,6.00, 9.00
అలంకార్ 70- లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
గణేష్ 70ఎంఎం-శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
విఎల్ఎస్ శ్రీదేవి -చిలకలగూడ 11.15,2.30,6.00,9.15
శివశక్తి 70- కాప్రా 11.30,2.30,6.30,9.30
రాజ్యలక్ష్మి 70 - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
గోకుల్ఎ/సి - ఎర్రగడ్డ 11.30,2.30,6.30,9.30
ఈశ్వర్ - అత్తాపూర్ 11.15,2.30,6.15,9.30
వైజయంతి- నాచారం 11.00,2.00,6.00,9.00
శ్రీలక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30,2.30,6.30,9.30
మూవీటైమ్ యాదగిరి-సంతోష్‌నగర్-11.30,2.30
విమల్ -70-బాలానగర్-8.00AM

వరంగల్ జిల్లా
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
రాధిక - వరంగల్
ఏషియన్ శ్రీదేవి మాల్ - హన్మకొండ
ఏషియన్ అశోక - హన్మకొండ
దేవి - జనగాం
ఏషియన్ - ముకుంద్
రామకృష్ణ - తొర్రూర్
ఖమ్మం జిల్లా
సాయిరాం - ఖమ్మం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
మహేశ్వరి - కొత్తగూడెం
బాలాజి - సత్తుపల్లి
కరీంనగర్ జిల్లా
ఏషియన్ సూర్యా శ్రీనివాస - కరీంనగర్
ఏబిఆర్ సినిమాస్ - కరీంనగర్
ఊర్వశి - గోదావరిఖని
సంపరాజ్ - సిరిసిల్లా
శ్రీరామ - జగిత్యాల
సాయి కృష్ణ - మెట్‌పల్లి
మురళి డీలక్స్ - జమ్మికుంట
నిజామాబాద్ జిల్లా
దేవి - నిజామాబాద్
ప్రియ డీలక్స్ - కామారెడ్డి
పీవీఆర్ జెఆర్ సినిమాస్ - ఆర్మూర్
మహబూబ్‌నగర్ జిల్లా
పీవీఆర్ తిరుమల - మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
రామకృష్ణ - షాద్‌నగర్
వెంకటేశ్వర - వనపర్తి
ఎస్‌వీఐ మల్టీప్లెక్స్ - గద్వాల్
నల్గొండ జిల్లా
తిరుమల - నల్గొండ
రాఘవ - మిర్యాలగూడ
విష్ణురాం - కోదాడ
శ్రీనివాస - కోదాడ
టీఐఎస్ఆర్ మల్టీప్లెక్స్ - కోదాడ
ఏషియన్ తిరుమల - సూర్యాపేట
పద్మ - సూర్యాపేట
రామకృష్ణ - నకిరేకల్
మనోజ్ - దేవరకొండ
ఆదిలాబాద్ జిల్లా
సంపరాజ్ - ఆదిలాబాద్
ఎస్‌వీఐ గోల్డ్ - మంచిర్యాల
శ్రీనివాస - మంచిర్యాల
తిరుమల - నిర్మల్
రామకృష్ణ - బెల్లంపల్లి
మెదక్ జిల్లా
ఏషియన్ సాయిదత్తా - మెదక్
వెంకటేశ్వర - సిద్దిపేట
మహేశ్వరి - జహీరాబాద్
మహేశ్వరి - సదాశివపేట
సితార - సంగారెడ్డి
రంగారెడ్డి జిల్లా
తిరుమల - తాండూర్
శైలజ - వికారాబాద్
రాయచూర్ జిల్లా
మేరజ్ సినిమాస్ - రాయచూర్

నేడే చూడండి

శ్రీకృష్ణ 70 ఎంఎం ఎ/సి - ఆలియాబాద్
11.00,2.00,6.00,9.00

వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - గుమ్మడిదల
11.00,2.00,6.00,9.00

PVR సింప్లిసిటీమాల్-చంద్రాగుట్ట 2.10PM
INOX డి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 12.10PM
ఏషియన్ స్క్వేర్ - ఉప్పల్ 1.30PM
PVR నెక్టస్ మాల్-కూకట్‌పల్లి 2.30PM
మేరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 2.30PM
ఎం.జె.ఆర్-నారపల్లి 1.40PM
PVR పీవీఆర్-మూసారంబాగ్ 5.25PM
మేరజ్ సినిమాస్ - వీడీఎల్ 2.20PM
సినీమార్ట్ - ఆర్.సి.పురం 7.30PM
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 4.50PM
మేరజ్ సినిమాస్ - చందానగర్ 1.50PM
జెపి ఎ/సి - చందానగర్ 4.30PM

సంపరాజ్-సంగారెడ్డి, ఏబిఆర్ సినిమాస్-కరీంనగర్, వసుంధర-భువనగిరి, శ్రీనివాస-జగిత్యాల, లక్ష్మీ-మెట్‌పల్లి, కిన్నెర-కోరుట్ల, వెంకటేశ్వర-మంచిర్యాల, రామకృష్ణ-ఎల్లారెడ్డిపేట, తిరుమల-గజ్వేల్, మురళి-జమ్మికుంట, సాయి డీలక్స్-నర్సాపూర్, వినయంభ-ముక్తాపూడు, రమేష్-పసర, తిరుమల-పాలకుర్తి, అచ్చిరెడ్డి-హలియా, వెంకటరమణ-జడ్చర్ల, వెంకటేశ్వర-భాన్సువాడ, తిరుమల-ములుగు. సంప్రదించండి: 9849703118

ఈనెల 20న బ్రహ్మాండమైన విడుదల